teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 334 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 24 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో టీపీసీసీ ప్రక్షాళనపై అధిష్ఠానం ఫోకస్



**అన్ని కార్యవర్గాల కూర్పు చేపట్టేందుకు రంగం సిద్ధం**

**గాంధీ భవన్లో రాష్ట్ర పరిశీలకుల సమావేశం**

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో టీపీసీసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా ఆ పార్టీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. బుధవారం గాంధీ భవన్ లో రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా

మిగతా 2 లో



02

## టూరిస్టులపై కాల్పులకు చేసిన దోషులను విడిచిపెట్టేదే లేదు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**




# రాష్ట్రంలో నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**ఐఎండీ అధికారులు రెడ్ అలెర్ట్ జారీ**

**45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం**



తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో ఐఎండీ అధికారులు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో రోజు రోజుకు ఎండల తీవ్రత భారీగా పెరుగుతుంది. ఇక, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.



## ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ యావత్ భారత్

**ఉగ్రవాదుల దాడుల్లో 28 మంది టూరిస్టుల మృతి**

**అర్ధాంతరంగా పర్యటనను ముగించుకున్న మోడీ**

**మోడీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ**

**ఉగ్రదాడి, కౌంటర్ యాక్షన్ ప్లాన్ పై చర్చ**

.. వివరాలు 2లో



02

## నేడు కోర్టులో రేవంత్ రెడ్డిపై పరువు నష్టం విచారణ

**మధ్యంతర ఉత్తర్వుల జారీకై సీఎం తరుపున పిటిషన్**

## శ్రీనగర్ లో చిక్కుకున్న 80 మంది తెలంగాణ టూరిస్టులు

**సహాయం చేయాల్సిందిగా కోరుతున్న ఓ వీడియో వైరల్**

**దీనిపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలి**





## బీఆర్ఎస్ ఓ జనతా గ్యారేజీ

**కష్టం వచ్చినా వారంతా గులాబీ జెండా వైపు చూస్తున్నారు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రజతోత్సవ సభాస్థలిని పరిశీలించిన కేటీఆర్**

వరంగల్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అస్థిత్వాన్ని హిమాలయాల స్థాయికి తీసుకుపోయిన ఘనత కేసీఆర్ ది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారంతా గులాబీ జెండా, తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ ఓ జనతా గ్యారేజీలా మారిందన్నారు. ఈ నెల 27న బీఆర్ఎస్

మిగతా 2 లో

## అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల


**ఇంటర్లో ఫెయిల్ అయిన వారికి సప్లిమెంటరీ పరీక్షలు**

**ఈ నెల 30 వరకు ఫీజు చెల్లింపునకు గడువు**




హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరాల పరీక్షా ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణలో గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం అధిక ఉత్తీర్ణత శాతం నమోదైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ అడ్వాన్స్డ్

మిగతా 2 లో




## ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లో ఉంచలేం

**అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్**

**తేల్చి చెప్పిన జైలు అధికారులు**

**లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం**

**అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు**

సంగారెడ్డి, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు లింగ నిర్ధారణ

మిగతా 2 లో



## ప్రజావాణిపై నాగాలాండ్ అధికారుల ప్రశంసలు

**ప్రజావాణి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించిన బృందం**

**ఈ విధానాన్ని నాగాలాండ్లో అమలుకు యోచన**

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్ ): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావాణి పై

మిగతా 2 లో

## మారిన హైడ్రా లోగో

**వాటర్ వర్క్స్ విభాగాన్ని తలపించేలా లోగో రుకల్పన**

**ట్విట్టర్ అకౌంట్ హ్యాండిల్ కు డీపీగా లోగో**

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) లోగో మారింది. గ్రాన్డియర్ లుక్ లో పాత లోగో ఉండగా వాటర్ వర్క్స్ విభాగాన్ని తలపించేలా కొత్త లోగో రూపొందించారు. ప్రస్తుతం ఈ కొత్త లోగోనే హైడ్రా తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్ హ్యాండిల్ కు డీపీగా ఉపయోగించింది. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రజలను విపత్తుల నుంచి రక్షించందుకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర సంస్థగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన

మిగతా 2 లో

HYDRAA

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**78.57 శాతం పోలింగ్ నమోదు**

**ఎన్నికలో పాల్గొన్న కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు**

**ఈ నెల 25న ఓట్ల లెక్కింపు ప్రక్రియ**




.. వివరాలు 2లో

# రాష్ట్రంలో నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు




హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో ఐఎండీ అధికారులు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో రోజు రోజుకు ఎండల తీవ్రత భారీగా పెరుగుతుంది. ఇక, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఇక సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు తప్ప మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు. రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. రెడ్ అలెర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలకు మినహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ. పెరుగుతున్న రాత్రి పూట ఉష్ణోగ్రతలతో తీవ్ర ఉక్కపోత నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడ గాల్పుల ప్రభావం ఉంటుందని పేర్కొనింది. ఇక, వడ దెబ్బ ప్రభావంతో మరణాలు మరింతగా పెరిగే ఛాన్స్ ఉంది అని హెచ్చరించారు. కాబట్టి అవసరం ఉంటేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు జారీ చేశారు.

## టూరిస్టులపై కాల్పులకు చేసిన దోషులను విడిచిపెట్టేదే లేదు



హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): పహెల్గాంలో టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులకు చేసిన దోషులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్ లోని ట్యాంక్‌బండ్ వద్ద బీజేపీ నేతలు నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌పై ఉగ్రవాదులను దాడికి ఉసిగొల్పిన పాకిస్థాన్ వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఒక వర్గం వారిని టార్గెట్ చేసి జరిగిన దాడిని ప్రపంచం అంతా ఖండిస్తోందని అన్నారు. పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని ఫైర్ అయ్యారు. అంతర్గత వ్యవహారాన్ని సరిదిద్దుకోలేని స్థితిలో పాక్ ఉందని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఆ దేశం కొట్టుమిట్టాడుతోన్న భారత్ పై కయ్యానికి కాలు దువ్వుతోందని ఆక్షేపించారు. ఇలాంటి దాడులతో భారత్‌ను భయపెట్టలేరని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా పహెల్గాం దాడి నేపథ్యంలో బుధవారం సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## నేడు కోర్టులో రేవంత్ రెడ్డిపై పరువు నష్టం విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెంలో బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పై చేసిన వ్యాఖ్యలపై, ఆయన నాంపల్లి కోర్టులో రేవంత్ రెడ్డిపై పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో, బీజేపీ అధికారం చేపట్టినప్పుడు రిజర్వేషన్లను తొలగిస్తామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా, పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు ఆడియో, వీడియో క్లిప్స్ సమర్పించారు. ఈ కేసులో విచారణ చేపట్టిన కోర్టు, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన తర్వాత, ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి కోర్టులో కొనసాగుతుంది. అయితే, ఈ కేసును కొట్టివేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌లో, నాంపల్లి కోర్టులో విచారణను ప్రారంభించకుండా, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే విచారణలో హాజరుకు మినహాయింపును కోరారు. ఈ పిటిషన్ నేడు హైకోర్టులో విచారణకు రానుంది.

## ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లో ఉంచలేం

మొదటి పేజీ తరువాయి

జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు. పూజల పేరుతో తొమ్మిదిన్నర లక్షలు తీసుకుని మోసం చేశాడనే ఫిర్యాదుతో మోకిలా పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్- మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకున్న పోలీసులు నగరానికి తీసుకువచ్చారు. మోకిలా పోలీసులు. అఘోరీతో పాటు వర్షిణిని కూడా నగరానికి తరలించారు. ఏపీకి చెందిన వర్షిణి అఘోరీని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరి పెళ్లికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. తమను ఎవరైనా అరెస్టు చేయాలని చూస్తే, ఆత్మహత్య చేసుకుంటామని కూడా హెచ్చరించిన ఈ జంట ఓ సెల్ఫీ వీడియో కూడా విడుదల చేసింది.

## రాష్ట్రంలో టీపీసీసీ ప్రక్షాళనపై అధిష్టానం ఫోకస్

మొదటి పేజీ తరువాయి

పరిశీలకులకు మూడు దశలలో టీపీసీసీ టాస్క్ ను నిర్దేశించింది. ఏప్రిల్ 25 నుంచి 30 తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని టీపీసీసీ ఆదేశించింది. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసీసీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలని సూచించింది. టాస్క్ 2 లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్ నిర్వహించడం, టాస్క్ 3 లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ సందర్భంగా పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు.

**బాధ్యతగా చేయండి: మహేశ్ కుమార్ గౌడ్**

పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకం అని ఈ విషయంలో పరిశీలకులుగా మీరు చేపట్టే కార్యక్రమాలు చాలా బాధ్యతగా చేయాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పరిశీలకులకు సూచించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని ఈ కార్యక్రమాల విషయంలో ఏఐసీసీ అగ్రనేతలు హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. కో ఆర్డినెటర్లు తమకు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని, ఇకపై కూడా పరిశీలకులుగా మీకు అప్పగించిన పనులను మరింత చిత్తశుద్ధితో చేయాలన్నారు.

## బీఆర్ఎస్ ఓ జనతా గ్యారేజీ



మొదటి పేజీ తరువాయి

రజతోత్సవ సభను ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న నేపథ్యంలో బుధవారం పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని కేటీఆర్ పరిశీలించారు. సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వరంగల్ లో అనేక మహాసభలు నిర్వహించుకున్నామని బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు వరంగల్ మళ్లీ వేధికైందన్నారు. సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 40 వేల వాహనాలు వచ్చినా పార్కింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని, పది లక్షల వాటర్ బాటిల్స్, పది లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఎటు వైపు నుంచి వచ్చే వాహనాలకు అటు వైపే పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాదాపు 100 డాక్టర్స్ టీమ్స్ అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

**ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోంది:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ పై నమ్మకం లేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. వీళ్లను నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అందుకే సభా నిర్వహణ కోసం 200 జనరేటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చరిత్రలో ఎల్కతుర్తి సభ బహిరంగ సభ కాబోతున్నదన్నారు. కేసీఆర్ ను చూసేందుకు ఆయన మాట వినేందుకు గ్రామగ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. రైతులు ఎండ్లబండ్లపై సభకోసం తరలివస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను, బీజేపీ పార్టీ తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ఈ సభలో కేసీఆర్ వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలో ఎక్కడికక్క పార్టీ జెండాను ఆవిష్కరించి ఈసభ కోసం పార్టీ దండు కదిలిరావాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ యాంత్రాంగం ఈ సభకు సహకరించిందని సభ పూర్తయ్యేవరకు సహకారం ఉంటుందని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక పోరాటానికి జరుగుతున్న సభ కాదని శాంతియుతంగా బీఆర్ఎస్ వార్షికోత్సవం చేసుకుంటున్నామన్నారు.

**పహెల్గం మృతులకు నివాళి:**

ఈ సందర్భంగా పహెల్గం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి




సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లింపునకు ఈ నెల 30 వరకు గడువు పెట్టారు. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన విడుదల చేసింది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల(మే) 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ తరుణంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇక ఇంటర్ ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు సైతం ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. జూన్ 9 నుంచి ఫస్ట్ ఇయర్, 10న సెంకడియర్ ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. పూర్తి వివరాల కోసం అధికారిక https://tgbie.cgg.gov.in/ వెబ్‌సైట్ సందర్శించండి.

**ఇంటర్ ఫస్ట్ ఇయర్ టైం టేబుల్**

- మే 22 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -1
- మే 23 - ఇంగ్లీష్ పేపర్ -1
- మే 24 - మ్యాథ్స్ పేపర్ 1ఏ, బోటని పేపర్ -1, పొలిటికల్ సైన్స్ పేపర్ -1
- మే 25 - మ్యాథ్స్ పేపర్ 1బీ, జువాలజీ పేపర్ -1, హిస్టరీ పేపర్ -1
- మే 26 - ఫిజిక్స్ పేపర్ -1, ఎకానమిక్స్ పేపర్ -1
- మే 27 - కెమిస్ట్రీ పేపర్ -1, కామర్స్ పేపర్ -1
- మే 28 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ -1, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -1
- మే 29 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -1, జియోగ్రఫీ పేపర్ -1

**ఇంటర్ సెకండియర్ టైం టేబుల్**

- మే 22 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -2
- మే 23 - ఇంగ్లీష్ పేపర్ -2
- మే 24 - మ్యాథ్స్ పేపర్ 2ఏ, బోటని పేపర్ -2, పొలిటికల్ సైన్స్ పేపర్ -2
- మే 25 - మ్యాథ్స్ పేపర్ 2బీ, జువాలజీ పేపర్ -2, హిస్టరీ పేపర్ -2
- మే 26 - ఫిజిక్స్ పేపర్ -2, ఎకానమిక్స్ పేపర్ -2
- మే 27 - కెమిస్ట్రీ పేపర్ -2, కామర్స్ పేపర్ -2
- మే 28 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ -2, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -2
- మే 29 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -2, జియోగ్రఫీ పేపర్ -2

## ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ యావత్ భారత్



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రవాద ఎటాక్‌తో యావత్ భారత దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అలాగే సౌదీఅరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ తన పర్యటనను అర్థాంతరంగా ముగించుకొని భారత్ తిరిగి వచ్చారు. అనంతరం ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నత భద్రతా అధికారులు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం సాయంత్రం భారత ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయింది. ఈ భేటీలో ఉగ్రదాడి, కౌంటర్ యాక్షన్ ప్లాన్ పై చర్చించనున్నట్లు తెలుస్తుంది. మోడీ అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి రాజ్ నాథ్, అమిత్ షా, జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. ఉగ్రదాడిలో మృతులకు కేబినెట్ కమిటీ నివాళులు అర్పించారు. ఇదిలా ఉంటే ఈ సమావేశానికి ముందు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రెస్ మీట్ నిర్వహించి ఉగ్రవాద దాడిపై ప్రతీకారం తీర్చుకుంటామని ప్రపంచం ఆశ్చర్యపోయేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. తాజా ఉగ్రదాడి నేపథ్యంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కీలకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రధాని మోడీ నివాసంలో జరుగుతున్న భేటీలో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది.

## శ్రీనగర్ లో చిక్కుకున్న 80 మంది తెలంగాణ టూరిస్టులు



హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ లో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టుల మీద కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 28 మంది మరణించగా మరో 20 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ భీకర ఉగ్రదాడికి వణికిపోయిన వేలాది మంది టూరిస్టులు కాశ్మీర్ ను వీడుతుండగా శ్రీనగర్ లోని ఎయిర్పోర్టు, బస్ స్టేషన్లు పర్యటకులతో కిక్కిరిసి పోయాయి. కాగా శ్రీనగర్ లో చిక్కుకున్న 80 మంది తెలంగాణ టూరిస్టులు తమకు సహాయం చేయాల్సిందిగా కోరుతున్న ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దీనిపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీనగర్ లో చిక్కుకు పోయిన 80 మంది తెలంగాణ పర్యాటకులను హైదరాబాద్ తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రస్తుతం వారంతా క్లిష్టపరిస్థితుల్లో చిక్కుకు పోయారని, వారిని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పహల్గాంలో చిక్కుకున్న వేలాది మంది టూరిస్టులను అధికారులు సురక్షితంగా వారి ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ ఇంకా వందలమంది శ్రీనగర్లోనే చిక్కుకు పోయినట్టు సమాచారం.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సారి కూడా ఈ స్థానం ఏకగ్రీవం అవుతుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ ఇక్కడ ఎన్నిక జరిగింది. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 78.57 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్‌ను బీఆర్ఎస్ బహిష్కరించడంతో మిగిలిన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు, అఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 25న ఉదయం 8 గంటలకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది. 22ఏళ్ల తర్వాత హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నిక ప్రక్రియ 22 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇప్పుడు జరిగింది. ఈ స్థానంలో ఈ 22 ఏళ్లుగా పోలింగ్ అనేది జరగలేదు. అభ్యర్థి ఏకగ్రీవమే జరిగింది. కాగా ఈసారి పోటీలో నిలబడాల్సిందేనని బీజేపీ నిశ్చయించుకోవడంతో పోలింగ్ అనివార్యమైంది. ఈ ఎన్నికలో మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ గౌతంరావు, ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ఓటింగ్‌లో సైతం పాల్గొనబోమని ప్రకటించింది. దీంతో ఎంఐఎం, బీజేపీ మధ్య పోటీ ఉండనుంది. మే 1న ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీకాలం ముగియనుండటంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. అయితే ఈ సారి కూడా ఈ స్థానం ఏకగ్రీవం అవుతుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ రంగంలోకి దిగడంతో ఎన్నిక అనివార్యమైంది.

## ప్రజావాణిపై నాగాలాండ్ అధికారుల ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

నాగాలాండ్ అధికారులు ప్రశంసలు కురిపించారు. ఈ విధానాన్ని నాగాలాండ్ లో అమలు చేసేందుకు సిఫారసు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుంచి సమస్యలపై వినతులను స్వీకరిస్తుంది. అయితే తెలంగాణ పర్యటనకు వచ్చిన నాగాలాండ్ ప్రభుత్వ అధికారుల బృందం ప్రజాభవన్ లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావాణి జరుగుతున్న విధానాన్ని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ నాగాలాండ్ అధికారులకు వివరించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నాగాలాండ్ ప్రభుత్వ అధికారుల బృందం ప్రశంసించారు. ప్రజావాణి జరుగుతున్న విధానం చాలా బాగుందని కితాబిచ్చారు. అంతేగాక ఈ విధానాన్ని నాగాలాండ్‌లోనూ అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి ప్రతిపాధనలు చేస్తామని నాగాలాండ్ ప్రతినిధులు తెలిపారు.

## మారిన హైడ్రా లోగో

మొదటి పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. హైడ్రా ఏర్పాటు అయ్యాక నగరంలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఆక్రమణలకు గురైన చెరువుల పరిరక్షణ విషయంలో చురుకుగా వ్యవహరిస్తోంది. ఇక నుంచి బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు.. హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు ఇక నుంచి బతుకమ్మ ఉత్సవాలు బతుకమ్మ కుంటలోనే జరుగుతాయని, వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు. అంబర్ పేట మండలం బాగ్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు కలిగిన ఆటంకం మంగళవారం సిటీ సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో పరిష్కారమైంది. దీంతో బుధవారం హైడ్రా కమిషనర్ బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానికుల సమక్షంలో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు వేద మంత్రాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం పరిష్కారమైందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి పనులు పూర్తి అవుతాయని, ఈ ఏడాది బతుకమ్మ ఉత్సవాలు ఇక్కడే జరుపుకోవచ్చని చెప్పారు. అంతేగాక ఈ చెరువును పునరుద్ధరిస్తే పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని అన్నారు. చెరువు అభివృద్ధి పనులకు స్థానికులు సహకరించాలని కోరారు. ఇక ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్దఎత్తున హాజరయ్యారు. అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు.



# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పండి

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే భాద్యత మాది

## పలుస శంకర్ గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



వనపర్తి ఏప్రిల్ 23 తీన్మార్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల లో ఏర్పట్టు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో హెడ్ మాస్టర్ శంకర్‌గౌడ్‌మట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు.రెండు అందమైన దుస్తులు,మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు ,ప్రైవేట్ స్కూల్ లో చేర్చి ఫైనాన్స్ ఇబ్బందిలు పాడొద్దు అన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పండి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్ల లో వేసవి శిబిరం ఏర్పాటు చేస్తున్నాము. తేదీ28-04-25నుండి ఉదయం 7.30- 10.30 వరకు ఉంటుంది. ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలు, గణితం ,గ్రామీణ ఆటలు, సాంస్కృతిక ఆటలు ఉంటాయన్నారు. కావున్న తల్లిదండ్రుల వేసవి శిబిరం విద్యార్థులను తల్లిదండ్రుల పంపించండి అన్నారు. తదంతరాము తల్లిదండ్రులా సమక్షంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, గ్రామ పెద్దలు నరేందర్‌రెడ్డి, స్వరాజ్యం బాబురెడ్డి , ఉపాధ్యాయ బృందము వెంకటేశ్వర్లు, మొహినొద్దీన్ ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ , శ్రీమతి బాలమ్మ ఇందిర , రమేష్, ఆంజనేయులు శివాని,అనూష, కవిత , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర వాదుల దాడులను అరికట్టాలి

## దాడిలో మరణించిన వారికి డివైఎఫ్ఐ నివాళులు



హనుమకొండ కేయు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): దేశంలో ఉగ్రవాదుల దాడులను అరికట్టాలని, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు.

ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు వద్ద నిరసన వ్యక్తం చేయడం అనంతరం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు.జమ్మూ కాశ్మీర్, పహల్గాం లో పచ్చటి మైదానంలో అహల్లాదము కోసం వెళ్లిన పర్యాటకులపై ఉగ్రవాదులు పాసవికంగా కాల్పులు జరపడంతో పాటు అమాయక ప్రజలను దారుణంగా చంపడం దారుణమని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు చేస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రవాదులను నిర్మూలించేందుకు పెద్ద నోట్లు రద్దు చేస్తున్నామని అదేవిధంగా కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడం కోసం 370 ఆర్టికల్ రద్దు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కాశ్మీర్లో ఉగ్రవాదం ఆగటం లేదని, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పోవడంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కూడా విఫలమైందన్నారు. దీని ఫలితంగా అమాయక ప్రజలు ఉగ్రముకులకు దాడులకు బలై చనిపోతున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రముకలను త్వరితగతిన పట్టుకొని శిక్షించాలని, అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఉగ్రముకల దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బొక్క ప్రవర్ధన్, కందిక ధర్మ తేజ, దోనాల్డ్ దేవ్, ప్రతాప్ కుమార్, శేఖర్ ,విజయ్ వర్మ, అమర్నాథ్, టి.రవితేజ బి. గణేష్ లు పాల్గొన్నారు.

# కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం

## టూరిస్టులకు రక్షణ కల్పించి స్వస్థలాలకు వెంటనే చేర్చాలి

## బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి : యం.ఏ.ఖాదర్ పాష



వనపర్తి, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు యం.ఏ ఖాదర్ పాష. తీవ్రంగా ఖండించారు. బుధవారం రోజు ఆయన నివాసంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారికి, గాయాలైన వారికి ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాశ్మీర్లో చిక్కుకుపోయిన టూరిస్టులందరినీ వెంటనే తమ తమ స్వస్థలాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సుమారు 500 మంది కాశ్మీర్లో ఉన్నారని వారిని వెంటనే హైదరాబాద్ తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ తగ్గు చర్యలు తీసుకోవాలని ఖాదర్ పాష పేర్కొన్నారు. హొటలలో బిక్కుబిక్కుమంటూ ఉన్న ప్రయాణికులను ప్రత్యేక విమానాలలో తరలించాలని విజ్ఞప్తి చేశారు. నగరవ్యాప్తంగా కాశ్మీర్లో చనిపోయిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పీఏసీఎస్ చైర్మన్



మంగపేట, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాసరావు మంజుల దంపతుల కుమార్తె (గీతిక -నిరంజన్) లకు బుధవారం వివాహం జరగగా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య తిమ్మంపేట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జి పూజారి సతీష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# వాస్తవ పరిస్థితుల్ని పరిశోధనలో వెల్లడించాలి



**ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ. సదానందం**

**హెచ్ఓడి ప్రో.పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3వ రోజు కార్యక్రమం**

**మూడవ రోజు విజయవంతమైన రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం**



హనుమకొండ కేయు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడవ రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్. ఏ.సదానందం హాజరై పరిశోధన పద్ధతులు - స్టాటిస్టికల్ మెథడ్స్ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు తమ పరిశోధనలు నిస్పాక్షికంగా జరగపాలని వాస్తవ పరిస్థితుల్ని తమ పరిశోధనలో వెల్లడించాలని విషయ ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సహాయ ఆచార్యులు చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా. ఆకుతోట శ్రీనివాసులు మాట్లాడుతూ విజ్ఞానం మొదట్లో ఒకటిగానే ఉండేదని అధ్యయన సౌలభ్యం కోసం మూడు రకాలుగా విభజించారని అవే జీవ, భౌతిక, సామాజిక శాస్త్రాలని మరియు సమాజ ప్రగతికి సామాజిక శాస్త్రాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# రీసెర్చ్ లో సగటు అనేది ఒక నమూనా యొక్క సాధారణ విలువ

## నిష్పక్షపాత పరిశోధన జరగాలి : ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ. సదానందం



తెలియని విషయాలను తెలుసుకోవడానికి దశలవారీ అధ్యయనం పరిశోధన అనేది ఒక నిర్దిష్ట సమస్యను లేదా ప్రశ్నను లోతుగా అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కరించడానికి చేపట్టే ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. తెలియని విషయాలను వెలికితీయడానికి ఇది ఒక శక్తివంతమైన సాధనం.

**పరిశోధనలో ముఖ్యమైన దశలు:**

**దశ 1:**

- సమస్యను గుర్తించడం మరియు నిర్వచించడం
- మొదట, మీరు దేని గురించి తెలుసుకోవాలనుకుంటున్నారో స్పష్టంగా గుర్తించాలి. సమస్య ఏమిటి..? మీరు ఏ ప్రశ్నలకు సమాధానం కనుగొనాలనుకుంటున్నారు..?
- సమస్యను స్పష్టంగా నిర్వచించడం చాలా ముఖ్యం. అస్పష్టమైన సమస్యతో పరిశోధన ప్రారంభించడం గందరగోళానికి దారితీస్తుంది.
- ఉదాహరణ: విద్యార్థుల పనితీరును ఎలా మెరుగుపరచాలి? అనేది ఒక విస్తృతమైన సమస్య. దీనిని మరింత నిర్దిష్టంగా హైస్కూల్ విద్యార్థులలో గణితశాస్త్ర పనితీరును మెరుగుపరచడానికి ఏ బోధనా పద్ధతులు అత్యంత ప్రభావవంతమైనవి? అని నిర్వచించవచ్చు.

**దశ 2: నేపథ్య పరిశీలన**

- మీరు ఎంచుకున్న సమస్యకు సంబంధించి ఇప్పటికే ఉన్న సమాచారాన్ని సేకరించడం ఈ దశలో జరుగుతుంది.
- పుస్తకాలు, పరిశోధనా పత్రాలు, కథనాలు, వెబ్‌సైట్‌లు మరియు ఇతర సంబంధిత వనరులను చదవడం ద్వారా మీ సమస్యపై ఇతరులు ఏమి కనుగొన్నారో తెలుసుకోవచ్చు.
- ఇది మీ పరిశోధనకు ఒక బలమైన పునాదిని అందిస్తుంది మరియు మీరు ఇప్పటికే తెలిసిన విషయాలను మళ్లీ కనుగొనకుండా చేస్తుంది.

**దశ 3: పరిశోధనా ప్రశ్నలు మరియు పరికల్పనలను రూపొందించడం**

- నేపథ్య పరిశీలన ఆధారంగా, మీ పరిశోధన యొక్క నిర్దిష్ట లక్ష్యాలను సూచించే పరిశోధనా ప్రశ్నలను రూపొందించండి.
- పరికల్పన అనేది మీ పరిశోధనా ప్రశ్నకు ఒక తాత్కాలిక సమాధానం లేదా ఊహ. ఇది పరీక్షించదగినదిగా ఉండాలి.
- ఉదాహరణ: పరిశోధనా ప్రశ్న: ఆన్‌లైన్ తరగతులు విద్యార్థుల అభ్యాస ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతాయి?
- పరికల్పన: సాంప్రదాయ తరగతులతో పోలిస్తే, ఆన్‌లైన్ తరగతులు విద్యార్థుల అభ్యాస ఫలితాలను తగ్గిస్తాయి.

**దశ 4: పరిశోధనా విధానాన్ని ఎంచుకోవడం**

- మీ పరిశోధనా ప్రశ్నలు మరియు పరికల్పనల ఆధారంగా, మీరు ఏ రకమైన పరిశోధనా విధానాన్ని ఉపయోగిస్తారో నిర్ణయించుకోవాలి.

**రెండు ప్రధాన రకాలు:**

**గుణాత్మక పరిశోధన**

- సంఖ్యాపరమైన డేటా కాకుండా వివరణాత్మక డేటాపై దృష్టి పెడుతుంది. ఇంటర్వ్యూలు, ఫోకస్ గ్రూపులు మరియు కేస్ స్టడీస్ వంటి పద్ధతులను ఉపయోగిస్తారు.

**పరిమాణాత్మక పరిశోధన:**

- సంఖ్యాపరమైన డేటాను సేకరించి విశ్లేషిస్తుంది. సర్వేలు, ప్రయోగాలు మరియు గణాంక విశ్లేషణ వంటి పద్ధతులను ఉపయోగిస్తారు.
- కొన్నిసార్లు, రెండు విధానాలను కలిపి ఉపయోగించవచ్చు (మిశ్రమ పద్ధతులు).

**దశ 5: డేటా సేకరణ**

- మీరు ఎంచుకున్న పరిశోధనా విధానం ప్రకారం డేటాను సేకరించడం ఈ దశలో జరుగుతుంది.
- సర్వేలు నిర్వహించడం, ఇంటర్వ్యూలు చేయడం, ప్రయోగాలు చేయడం లేదా ఇప్పటికే ఉన్న డేటాను సేకరించడం వంటి పనులు ఇందులో ఉంటాయి.
- డేటా సేకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం మరియు విశ్వసనీయత చాలా ముఖ్యం.

**దశ 6: డేటా విశ్లేషణ**

- సేకరించిన డేటాను అర్థం చేసుకోవడానికి మరియు మీ పరిశోధనా ప్రశ్నలకు సమాధానాలు కనుగొనడానికి విశ్లేషించడం ఈ దశలో జరుగుతుంది.
- గుణాత్మక డేటా కోసం, థీమ్‌లను గుర్తించడం మరియు డేటాను వర్గీకరించడం వంటి పద్ధతులను ఉపయోగిస్తారు.
- పరిమాణాత్మక డేటా కోసం, గణాంక పద్ధతులను ఉపయోగించి డేటాను విశ్లేషిస్తారు.

**దశ 7: ఫలితాలను వివరించడం మరియు నివేదించడం**

- డేటా విశ్లేషణ తర్వాత వచ్చిన ఫలితాలను స్పష్టంగా మరియు సంక్షిప్తంగా వివరించాలి.
- మీ పరిశోధనా ప్రశ్నలకు సమాధానాలు ఏమిటి? మీ పరికల్పన సమర్థించబడిందా లేదా తిరస్కరించబడిందా?
- మీ పరిశోధన యొక్క పరిమితులు ఏమిటి మరియు భవిష్యత్తులో ఏమి చేయవచ్చు అనే దాని గురించి కూడా చర్చించాలి.
- చివరగా, మీ పరిశోధన యొక్క ఫలితాలను ఒక నివేదిక రూపంలో లేదా ఒక పరిశోధనా పత్రంగా రాయాలి.

సగటు: సగటు అనేది ఒక నమూనా యొక్క సాధారణ విలువ. గణాంకాల్లో, సగటును సాధారణంగా అంకగణిత సగటు అని పిలుస్తారు. దీనిని లెక్కించడానికి, డేటాలోని అన్ని విలువలను కలిపి, ఆ మొత్తం విలువలను ఎన్ని సంఖ్యలు ఉన్నాయో దానితో భాగిస్తారు. సగటు అనేది డేటా యొక్క కేంద్రీయ ధోరణిని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. అయితే, ఇది ఒక్కటే డేటా యొక్క పూర్తి చిత్రాన్ని ఇవ్వకపోవచ్చు. డేటా యొక్క వ్యాప్తి మరియు ఇతర లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం.

పరిశోధన ఒక ఆసక్తికరమైన మరియు ముఖ్యమైన ప్రక్రియ.ఖ

# ఉన్నత చదువులు చదివి జిల్లాకు పేరు తేవాలి

**చదువుతో పాటు**
**సేవాభావం కలిగి ఉండాలి**
**పుట్టిన వాడు గిట్టక తప్పదు**
**సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది**
**ప్రతి ఒక్కరూ మంచితనాన్ని నేర్చుకోవాలి**
**ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు సన్మానం**
**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారుతున్నా.. రోడ్లు మాత్రం మారడంలేదు

**అధికారులకెందుకు కానస్తలేదు.. ప్రజల కష్టాలు**
**శంకరపల్లి గ్రామంలో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న జనాలు**





కాటారం, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలో శంకరం పల్లి గ్రామంలో సిసి రోడ్ లేక ఇబ్బంది పడుతున్న ఊరి గ్రామస్తులు ఎన్నో ప్రభుత్వాలు మారిన అక్కడ రోడ్ల తీరు మాత్రం ఏమాత్రం మారలేదు. ఏ రాజకీయ నాయకుడు వచ్చిన ఎవరు గెలిచిన మేమే వేస్తాం మేము వేయిస్తామని తప్ప వేయించేవారు లేరు వారిని పట్టించుకునే వారు కూడా లేరు కనీసం ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన బాగుండాలి గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన బడే నాగజ్యోతి



ములుగు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): హన్మకొండలోని ఏకశిలా హాస్పిటల్ లో కాలు ఇరిగి చికిత్స పొందుతున్న ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన యార కుమారస్వామి కుమారుడు పవన్ సాయిని బుధవారం హాస్పిటల్ లోకి వెళ్లి పరామర్శించిన ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ఎట్టి జగదీష్ అన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి మంత్రి శ్రీధర్ బాబు రూ. 50 వేల విరాళం



మహా ముత్తారం, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మహా ముత్తారం మండలంలోని గండిగామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విరాళంగా 50వేల రూపాయలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్,నాయకులు రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు.

## ఇంటికో మనిషి.. ఊరుకో బండి కెసిఆర్ సభకు రండి

**బిఆర్ఎస్ నాయకులు బొచ్చు కరుణాకర్**



పరకాల, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): 27 తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇంటికో మనిషి.. ఊరుకో బండి.. కేసీఆర్ సభకు రండి అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొచ్చు కరుణాకర్ పరకాల ప్రాంత కార్మిక కర్షకులకు ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బొచ్చు కర్ణాకర్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల ప్రతిరూపంగా 2001 ఏప్రిల్ లో ఆవిర్భవించిన టిఆర్ఎస్ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా నిలిపి తెలంగాణ ప్రజలను ఏకతాటిపై నడిపి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు అణిచివేతకు వెనకడుగు వేయకుండా ప్రజలను అంటిపెట్టుకొని రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్. నాడు స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో ఆ తర్వాత 10 యేండ్లు అధికారంలో, నేడు ప్రతి పక్షంలో, తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజల తరుపున నిలబడ్డది కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా మాత్రమేనన్నారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం పదేళ్ల పాలన మేలవింపు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమవుతుంది. టిఆర్ఎస్ 25 ఏళ్ల మహాప్రస్థానం సందర్భంగా ఈనెల ఏప్రిల్ 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పాలన కాదని రాక్షస పాలనని దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలకు రజతోత్సవ సభ భరోసానిస్తుందని, పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పిలుపుమేరకు పరకాల ప్రాంత ప్రజలు యువత మహిళలు కార్మికులు రైతాంగం ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకై జరుగుతున్న మహోద్యమంలో భాగస్వాములు కావాలని, బొచ్చు కరుణాకర్ పిలుపునిచ్చారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం




పెద్దమందడి ఏప్రిల్ 23 తీన్మార్ న్యూస్ : పెద్దమందడి మండల కేంద్రం లో కొమ్ము చెన్న కేశవులు బుధవారం మరణించడం జరిగింది స్థానిక నాయకులు మాజి జెడ్పీటిసి కొమ్ము వెంకటస్వామి మరియు మాజీ హై స్కూల్ చైర్మన్ సూర్య రవి,మాజీ ఎంపీటీసీ బుచ్చన్న ,మరియు టిఎంఆర్ నాయకులు గట్టు రాజశేఖర్,కొమ్ము సాయిబాబ, హనుమంతు,కృష్ణయ్య శివ కుమార్,కృష్ణయ్య నాగరాజు ,దేవేందర్ పాల్గొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మరణించిన చెన్నకేశవులు కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైనది

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి ఏప్రిల్ 23 తీన్మార్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్లో పర్యటనకులపై ఉగ్రవాదులు తెలిపిన దాడి హేయమైనది అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఖండించారు. మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పర్యాటకం కోసం కశ్మీర్ వెళ్లిన మామూలు ప్రజలను అత్యంత పాశవికంగా హత్యచేయడం అమానవీయం. ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. మరణించిన కుటుంబాలను కేంద్రం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

## హన్సికను అభినందించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన హెూంగార్డు సత్యం గౌడ్ పుష్పలత కుమార్తె చి.తోకల హన్సిక కూచిపూడి నృత్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది. బుధవారం నాడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని , హన్సిక తన తల్లితో కలిసి క్యాంపు కార్యాలయంలో కలిసి, గిన్నిస్ బుక్ రికార్డును మరియు మెడల్ ను ఎమ్మెల్యేకి చూయించారు. ఈ సందర్భంగా కూచిపూడిలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు చిన్నారి హన్సిక ను శాలువా కప్పి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. చదువులో సైతం మంచిగా రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఆయన ఆకాంక్షించారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలోని హన్వాడ మండలం నాయినోనిపల్లి గ్రామంలో శివ సుబ్రహ్మణ్యేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం లో నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యజ్ఞ శాలలో ముందుగా పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆ భగవంతుడిని ఆయన కోరారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టంకర కృష్ణయ్య, నాయకులు మండల బిసి సెల్ చైర్మన్ పాశం సత్యయ్య, కేశవులు, అక్కపల్లి నర్సింహులు, మోహన్, పార్పల్లి మోహన్, పోగుల కృష్ణయ్య,కర్రె తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో హిందూ యాత్రికులపై ఉగ్రవాదుల దాడి పిరికి పంద స్వభావాన్ని గుర్తు చేస్తుంది

**ప్రపంచంలో హిందువులంతా ఏకం కావాలి**
**హిందువులపైకి ఎవ్వరు వచ్చినా కుటుంబంగా భావించి తాటతీయాలి**
**హిందుత్వం ఒక మతం కాదు అది జీవన విధానం**
**బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్**



వరంగల్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): కశ్మీర్ పెహల్గాం లో లష్కరే తోయిబా పాకిస్తానీ ఉగ్రవాదుల దాడిలో 27 మంది హిందువులు చనిపోయారు.. ఐడి కార్డ్ లు చూసి హిందువా.. ముస్లిమ్ వా.. అని చూసి మరీ కాల్పులు జరిపి అమాయక హిందూ ప్రజలను కాల్చి చంపడం తీవ్రమైన పిరికి పంద చర్యగా భారతీయ జనతా యువమోర్చా భావిస్తుందని. ప్రపంచంలో హిందువులంతా ఏకం కావాలని అలా ఏకమైనప్పుడే హిందువుల జోలికి ఏ కుక్క కూడా రాకుండా ఉంటుందని తెలియజేశారు. బుధవారం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ గారి ఆదేశానుసారం మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ స్థానిక వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి లో పాకిస్తాన్ పిరికి పంద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, చనిపోయిన కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కుసుమ సతీష్ గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఈ హత్యలకు కారణమైన టెర్రరిస్టులను, టెర్రరిస్టులకు మద్దతిస్తున్న దేశాలను, మనదేశంలో ఉండి పాకిస్తాన్ కు మద్దతుగా మాట్లాడే కుక్కలను, రోడ్డు మీద లాగి కాల్చి చంపాలి అప్పుడే ఉగ్రవాదులకు బుద్ధి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జనరల్ సెక్రటరీ సూరజ్ గౌడ్, రాపాక ప్రశాంత్, వినయ్, తరుణ్ పటేల్ ,వినయ్ పటేల్, మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు హిందూ బంధువులు అందరు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క





ములుగు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణములో 10 లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధికి భూమి పూజ చేసిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### టేకులగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్






హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో టేకులగూడెంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని, సరిపోను గన్ని బ్యాగులు ఉన్నాయా అని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పుడు తేమశాతాన్ని చూస్తున్నారా, కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేశారని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు లేకుండా శుభ్రంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో అమ్మిన దాన్యం డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులు నిర్వాహకులకు, హార్వెస్టర్ యజమానికి పలు సూచనలు చేశారు. హార్వెస్టింగ్ యజమానులు యంత్రం ద్వారా వరికోత చేస్తున్నప్పుడు ధాన్యం శుభ్రంగా వచ్చేటట్టు చూడాలని అధికారులు వారికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారుల ఎంపిక తర్వాతనే యూనిట్ల కు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీని బ్యాంకు ద్వారా మంజూరు అయ్యేవిధంగా అధికారులు బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో బిసి, ఎస్సీ, ట్రైబల్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 63 కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా జిల్లాలోని వివిధ యూనిట్లను నెలకొల్పేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను ఎంపీడీవోలు అందజేసేటప్పుడే బ్యాంకు ఖాతాలను కూడా జత చేసి అందించాలన్నారు. మండల స్థాయి ఎంపిక కమిటీ మే 10నాటికి లబ్ధిదారులు ఎంపిక జాబితా ను సమర్పించాలన్నారు. మండల స్థాయిలో ఐదు రోజుల్లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించుకోవాల న్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు, బ్యాంకర్లకు సూచించారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక తర్వాత వారు ఎంచుకున్న యూనిట్లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంపై ఆయా మండలాల పరిధిలోని ఎంపీడీవోలతో బ్యాంకర్లు సమావేశం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా లోని పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

# పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి





## పనులను సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలి

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గా తీసుకోవద్దు సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ చైర్మన్ శ్రీమతి అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పనులను క్యాజువల్ గా తీసుకోవద్దు సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులతో కలసి విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, 100 గదుల సత్రం పనులు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా చేపట్టున పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు.

సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తున్నదని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వ తేది వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్

అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా అనువుగా

క్వయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని

ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలియచేయాలని, చెప్పకుండా మీలోనే దాచుకుంటే ఎలా చెప్పండి, సమస్య అలానే ఉంటుంది భక్తులు ఇబ్బందులు పడతారు, అందుకే సీరియస్ గా తీసుకోవాలని సూచించారు.

# పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి

### ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుట, పరిశీలించుటకు ఎంపీడీవోలు ఎ.ఈ, ఏ.ఓ. ఎంపీవో లను టీం గా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులుగా ఉంటారని, జిల్లాలోని 11 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 86 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని, ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలోహా వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. వేసవి వడగాలుల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి పనులు మరే ఇతర పనులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వెరిఫికేషన్ టీం లబ్ధిదారులు ఇంటివద్ద ఉన్న సమయంలో వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ వెరిఫికేషన్ టీం లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు ఐడి కార్డ్స్, క్యాప్స్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జడ్పి సీఈవో రాం రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హౌసింగ్ పిడి గణపతి

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసూన రాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): బుదవారం పర్వతగిరి మండల కేంద్రంలో చెనిమాల పుష్ప నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు భోజనం చేశారు. అన్నదాత సుఖీభవ అని దీవిస్తూ

దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీరను బహుమానంగా సమర్పించగా, ఎమ్మెల్యే ఇంటి ఆడపడుచుల కట్నం పెడుతూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుట, పరిశీలించుటకు ఎంపీడీవోలు ఎ.ఈ, ఏ.ఓ. ఎంపీవో లను టీం గా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులుగా ఉంటారని, జిల్లాలోని 11 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 86 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని, ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలోహా వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. వేసవి వడగాలుల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి పనులు మరే ఇతర పనులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వెరిఫికేషన్ టీం లబ్ధిదారులు ఇంటివద్ద ఉన్న సమయంలో వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ వెరిఫికేషన్ టీం లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు ఐడి కార్డ్స్, క్యాప్స్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జడ్పి సీఈవో రాం రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హౌసింగ్ పిడి గణపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసూన రాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

### కలెక్టర్ ని కలిసిన సింగరేణి అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): మణుగూరు సింగరేణి అధికారులు బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మండలంలో ఉన్న అన్నారం విలేజ్ నందు తిమారెడ్డి కుంట పూడిక తీత పనికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 70.83 లక్షలుకు గాను ఎం ఓ యు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలను కలిపిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం, మౌలిక వసతీలు తదితర అనేకమైనటువంటి సధుపాయాలు ప్రజలకు కలిపిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.

# అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలి

**అంబేద్కర్ జీవితం నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలి**

**విశ్వ మానవుడు అంబేద్కర్**

**అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ అధ్యక్షులుగా మాదరి మధు**



ఏటూరునాగారం, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): గత కొన్ని నెలలుగా ములుగు జిల్లాలో పూర్తిస్థాయిలో అంబేద్కర్ యువజన సంఘాలను రద్దు చేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ ఐలయ్య. ప్రధాన కార్యదర్శి బి నాగరాజు. ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మిద్దెపాక ఎల్లయ్య. వ్యవస్థాపకులు డాక్టర్ జె బి రాజు ఆదేశాల మేరకు

ములుగు జిల్లాలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీలు ఎన్నిక చేయడం జరుగుతుంది. నూతన కమిటీల ఎన్నికలో భాగంగా బుధవారం ములుగు జిల్లాల్లో మొట్ట మొదటిసారిగా అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి రామాలయం దేవస్థానంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి దిగొండ కాంతారావు. అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నక్క బిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షులుగా మాదరి మధు మండల ప్రధాన కార్యదర్శిగా వావిలాల కిషోర్ ఉపాధ్యక్షులుగా బోయిరి శ్రీధర్ సహాయ కార్యదర్శిగా కందుకూరి రతన్ ప్రచార కార్యదర్శిగా దీపాక సాగర్ కోశాధికారిగా సాధన పల్లి రాజ్ కుమార్ సంస్కృతిక కార్యదర్శిగా కర్రి రవికుమార్ గౌరవ సలహాదారులుగా గంపల శివకుమార్ గోగు మల్లయ్య గోస్కుల రాంబాబు గద్దల సత్యం కుమ్మరి చంద్రబాబు కొండ గొర్ల పోశయ్య కాళ్ల రామకృష్ణ దీపాక శ్రీరాములు ఏం పెల్లి రాజు మాదరి రాంబాబులను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత స్థితికి చేరుకోవడంలో కేవలం ఆయన స్వయం కృషి వల్లనే స్వీయ ప్రతిభ వల్లనే .విద్య విజ్ఞానాలలో ప్రజా ప్రాభవాలలో ఆయనను మించిన వారు లేరని చెప్పడం అతిశయోక్తి కాదు. దళితుల కోసం అణనగారిన వర్గాల వారి కోసం ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఆశ పెట్టుకోకుండా వారి విముక్తికి, అభివృద్ధికి స్వయం శక్తితో కృషిచేసిన విజ్ఞానవంతులై చైతన్యవంతులై ఆత్మ అభిమానాన్ని నిలబెట్టుకోగలిగిన నాడే నిజమైన అభివృద్ధిని సాధించుకోగలుగుతారన్న జీవన సత్యాన్ని గ్రహించడానికి అంబేద్కర్ జీవితమే మనకు ప్రబల నిదర్శనం.

బానిసత్వం కంటే అతి నీచమైన నికృష్టమైన అమానుష్యమైనది ప్రపంచంలో ఎక్కడ కానరాదు.

తరతరాలుగా యుగయుగాలుగా. రాజ్యాలు మారిన రాజులు వచ్చిన. పోయిన. సామ్రాజ్యాలు కూలిన దళితుల చరితలు ఎందుకు మారడం లేదని ఆలోచన చేసిన నాయకుడు అంబేద్కర్.

దళితులను చైతన్యవంతులను చేసి నవ సమాజ నిర్మాణానికి నడుము కట్టించిన వైతాళికుడు అంబేద్కర్. దళితులు దేశభక్తిలో ఎవరికి తీసుకోరని. దేశ స్వతంత్రం తో పాటు దళితుల విముక్తి కూడా సాధించుకోవలసిందని. పిలుపునిచ్చిన మహా వ్యక్తి అంబేద్కర్. మానవ హక్కులను సాధించడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అవిశ్రాంత పోరాటం జరిపారని ఆయన ఆశయాలను కొనియాడారు. మనిషి మనిషిగా జీవించాలి సంఘంలో గౌరవంగా స్వేచ్ఛగా జీవించాలి. ఆర్థిక రాజకీయ సాంఘిక సమానత్వాల కోసం ఆయన చేసిన విమోచన ఉద్యమం నుండి మానవులంతా ప్రేరణ పొందాలన్నారు. చట్టం ప్రతిపాదించిన హక్కులను సమాజం గుర్తించి అమలు జరిపినప్పుడు మాత్రమే హక్కులు పదిలంగా ఉంటాయని. అంబేద్కర్ అభిప్రాయపడ్డాడన్నారు.

మానవ హక్కులతో పాటు మహిళల హక్కుల కోసం. కార్మికుల హక్కుల కోసం. అంబేద్కర్ పాటుపడ్డారు. పీడిత. తాడిత. జాతి విమోచన కోసం రాజీలేని పోరాటాన్ని జరిపి భారత జాతినే గాక యావత్ ప్రపంచాన్ని జాగృతం చేసిన మహానుభావుడు అంబేద్కర్. ఆయన పోరాటం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమైనదన్నారు. దేశభక్తుడు ప్రముఖ జాతీయవాది బహుముఖ ప్రజ్ఞాశాలి. మహా మేధావైన అంబేద్కర్ ప్రజ్ఞ పాటవాలను పూర్తిగా వినియోగించుకోలేకపోవటం ఈ దేశ దురదృష్టకరం. నవ భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన కృషికి చేసిన సేవకు ఈ దేశం ఈ దేశ ప్రజలు జన్మజన్మలకు రుణపడి ఉంటారు. ఎన్ని భారత రత్నాలు ఇస్తే ఆ రుణం తీరుతుంది? అలాంటి పురస్కారాలన్నింటికీ కచ్చితంగా మహోన్నతమైన స్థానానికి దిగారు అంబేద్కర్.

అంబేద్కర్ ను ఒక దళిత నాయకుడిగా ముద్ర వేయడం భావ్యం కాదు. అది ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని చిన్న బుచ్చటమే అవుతుంది.

గొప్ప జాతీయ నాయకుడే గాక విశ్వ మానవాళికి విమోచన మార్గాన్ని నిర్దేశించిన నవయుగ వైతాలకుడు విశ్వ మానవుడు అంబేద్కర్ ఈనాడు దళితులు సమస్త జాతీయులు గౌరవంగా బ్రతుకుతున్నారు అంటే సమాజంలో తీరుగ గలుగుతున్నారు అంటే దేశంలోనే అత్యున్నత పదవులను చేపట్టగలుగుతున్నారంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్షా ప్రతి ఒక్కరూ దీన్ని మరువ వద్దన్నారు.

అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే అంబేద్కర్ కు మనం అందించే నిజమైన నివాళు అన్నారు. అందరూ ఐక్యంగా అంబేద్కర్ జీవితం నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలన్నారు.

# పైప్లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): ఇల్లందు పట్టణంలో 600 మి. మి వ్యాసం కలిగిన పిసిసిపి పైప్ లైన్ లీకేజ్ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైప్లైన్ లో లీకేజ్ కారణంగా ఇల్లందు (69), గార్ల(78), బయ్యారం(89) మండలాల్లోని మొత్తం 236 హ్యాబిటేషన్ లలో నీటి సరఫరా కు అంతరాయం కలిగిందని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ సిబ్బంది మొత్తం యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. ప్రజలందరికీ గ్రామ పంచాయతీల ద్వారా తాత్కాలికంగా బోర్వెల్, ఓపెన్ వెల్ మరియు ఇతర మార్గాల ద్వారా త్రాగునీటి నీ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరితగతిన పైప్ లైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్దించాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ ను ఆదేశించారు.

# పాల్వంచలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి మరియు సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఎ చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళకు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

**భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం**

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





వాజేడు, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుదవారం వాజేడు మండలం కేంద్రంలోని రైతు వైదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా భూధార్ ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తిచేయాలి

**రామప్పలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



వెంకటాపూర్, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ లోని రామప్ప ఆలయం, హరిత హొటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తొ సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చరిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల భూ హక్కులను కాపాడే చట్టం

**భూ భారతి.. దేశానికే దిక్సూచి**

**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో... భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయనున్నట్లు చెప్పారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దనేది ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందన్నారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ధీర్ఘకాలికి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహద పడుతుందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో అభద్రతా భావానికి తావులేకుండా మున్ముందు.. ప్రతీ గ్రామం లోని భూముల వివరాలన్నీ ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కుడా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డివో, తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రైలు పట్టాలను తలపిస్తున్న జాతీయ రహదారి

**నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు**





భూపాలపల్లి, ఏప్రిల్ 23 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి రైలు పట్టాలను తలపిస్తుందని దీని మీద నుంచి ప్రయాణిస్తున్న ఎంతో మంది ప్రయాణికులు మేడిగడ్డ కాళేశ్వరం బ్యారేజీలు అభివృద్ధి చెంది ఉన్నాయి పర్యాటకులు మంత్రులు రాష్ట్ర స్థాయి అధికారులు నిత్యం పర్యటనలు చేస్తా ఉంటారు అయినా కూడా జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పేరుకే గాని మరమ్మతులు చేయించకుండా ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోకుండా అధికారులు మాత్రం నిర్లక్ష్య వ్యవహార శైలిని కొనసాగిస్తున్నారని ఇప్పటివరకు ఎన్నో ప్రజా సంఘాలు పార్టీలు జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసిన కూడా ఫలితం లేకపోయిందని ఈ ప్రాంతంలో నిత్యం బొగ్గు ఇసుక లారీలు రవాణా జరుగుతుందని అయినా కూడా నాణ్యతలేని రోడ్లనేసి కాంట్రాక్టర్లు స్వలాభం ఆశిస్తూ నాశనం రోడ్లను వేసిన కూడా ఏమాత్రం అధికారులు పట్టించుకున్నట్లుగా కనపడటం లేదని దీనివలన జిల్లాలో ఉన్న ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా అధికారులు సెక్షన్ మీద స్పందించి జాతీయ ప్రధాన రహదారిగా ఉన్నటువంటి రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజల సమస్యలను పరిష్కరించి నిత్య ప్రమాదాల భారి నుంచి ప్రజలను కాపాడవలసిందిగా వచ్చే పుష్కరాల్లో పైన ఈ రోడ్లు బాగుపడతాయని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## బ్రేకుల్లేని బుల్డోజర్.. సాయి సుదర్శన్



కాటేరమ్మ కొడుకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఈ సలారోడు మాత్రం వస్తే పాతుకుపోతాడు. ఫామ్ కోల్పోవడం అన్న మాటుండదు. బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోవాల్సిందే. మరి మేము ఎవరి గురించి మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారా.? అతడు మరెవరో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్. ఐపీఎల్ 2025లో గుజరాత్ వరుస విజయాలు సాధిస్తోందంటే.. దానికి మూలకారణం సాయి సుదర్శన్. ఓపెనర్‌గా దిగి మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతూ.. తన జట్టుకు అద్భుత విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మరో అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పటిదాకా మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ 6 మ్యాచ్‌లు గెలిచి.. కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 74, 63, 49, 5, 82, 56, 36, 52.. సుదర్శన్ ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడి.. 417 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 82గా ఉంది. అలాగే ఈ ఇన్నింగ్స్‌లలో మొత్తంగా 42 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మిగిలిన డొమెస్టిక్ ఆటగాళ్ల కంటే సుదర్శన్ మిస్టర్ కన్సిస్టెంట్‌గా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడని మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కచ్చితంగా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 40వ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, ఐడెన్ మార్క్రామ్ తుఫాను హాఫ్ సెంచరీతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక ఛేజింగ్‌లో అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్ ఆధారంగా ఢిల్లీ 160 పరుగుల లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో భారీ ఆధిక్యాన్ని సాధించింది.అక్షర్ పటేల్ కెప్టెన్సీలో, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఐపీఎల్ 2025లో తమ 8వ మ్యాచ్ ఆడుతున్న ఢిల్లీ.. ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని సాధించింది. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో కేవలం రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. ఈ విజయంతో ఢిల్లీ ఇప్పుడు 12 పాయింట్లకు చేరుకుంది. కానీ, ఇప్పటికీ రెండవ స్థానంలో ఉంది. ఎందుకంటే, గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. దీని నికర రన్ రేట్ ప్రస్తుతం ఢిల్లీ కంటే కొంచెం మెరుగ్గా ఉండడమే ఇందుకు కారణం. ఈ టోర్నమెంట్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ మిశ్రమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్‌లో పంత్ సేన ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 5 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ( 10 పాయింట్లతో ఐదవ స్థానంలో కొనసాగుతోంది. లక్నోకు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే, ఆ జట్టు మిగిలిన మ్యాచ్‌లలో కనీసం 4 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అయితే, ఇది అంత సులభం కాదు. ఎందుకంటే, తదుపరి కొన్ని మ్యాచ్‌లు లక్నో వెలుపల జరగనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో, ప్లేఆఫ్స్ కోసం రేసు గతంలో కంటే మరింత ఆసక్తికరంగా మారింది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ జట్లు 12 పాయింట్లతో మొదటి, రెండవ స్థానాల్లో ఉన్నాయి. అయితే నంబర్ 3, నంబర్ 4 స్థానాల కోసం పోరాటం ఇంకా కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఇంకా అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉండగా, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా కూడా ప్లేఆఫ్ రేసులో కొనసాగుతోంది. అదే సమయంలో, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే ఈ రెండు జట్ల కల దాదాపుగా ముగిసినట్లే.

## ఉగ్రదాడిపై స్పందించిన క్రికెటర్లు

జమ్ముకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్‌లో 2025 సన్‌రైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్‌లో ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళులర్పించనుంది. ప్లేయర్లు, అంపైర్లు చేతులకు నల్లటి ఆర్మ్?బ్యాండ్?ను కనిపిస్తారు. అలాగే మ్యాచ్?కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్‌గల్స్ కూడా ఉండరు.

ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్?ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్?లో పోస్ట్? చేశారు. “ మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్? తీవ్రంగా స్పందిస్తుందని టీమ్?ఇండియా కోచ్ గౌతమ్? గంభీర్ అన్నారు. కశ్మీర్?లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది. ఆ ఘటన తీవ్రంగా బాధించింది. ఇలాంటి దుఃఖ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి ప్రార్థిస్తున్నాం. పర్యటకులపై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మానవాళికి అవమానకరమని టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

# సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం

## అర్ధ శతకంతో మెరిసిన హిట్‌మ్యాన్..



ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కమిన్స్ బృందం తడబడిన చోట ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ(70) ఖతర్నాక్ బ్యాటింగ్ చేశాడు. 36 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్(40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లో మిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబైకి ఐదో విజయాన్ని కట్టబెట్టాడు. దాంతో.. ముంబై మూడో స్థానానికి ఎగబాకగా.. ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది.

సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపాడు. దాంతో, 77 వద్ద రెండో వికెట్ పడింది.

అనంతరం సూర్యకుమార్ యాదవ్(40).. తన మార్క్ షాట్లతో అలరిస్తూ లక్ష్యాన్ని కరిగించాడు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన రోహిత్.. విజయానికి 14 పరుగుల దూరంలో ఔటయ్యాడు. తిలక్ వర్మ(2)తో కలిసి సూర్య లాంఛనం ముగించాడు. జీషన్ వేసిన 16వ ఓవర్లో రెండు ఫోర్లతో ముంబైని గెలిపించాడు. దాంతో, పాండ్యా సేన వరుసగా నాలుగో విజయంతో 10 పాయింట్లు సాధించింది.

**క్లాసెన్, అభినవ్ చెలరేగగా..**

పద్దెనిమిదో సీజన్‌లో అనిశ్చితికి కేరాఫ్‌గా మారిన సన్‌రైజర్స్ భారీ మూల్యం చెల్లించుకుంది. కీలకపోరులో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మొదట ముంబై పేసర్ల ధాటికి టాపార్డర్ విఫలంకావడంతో.. 35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆరెంజ్ ఆర్మీని హెన్రిచ్ క్లాసెన్(71) ఆదుకున్నాడు.



ఒత్తిడిలోనూ ఖతర్నాక్ హాఫ్ సెంచరీ బాదిన అతడు ఇంప్యాక్ట్ ప్లేయర్ అభినవ్ మనోహర్(43)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ.. ముంబై బౌలర్లపై విరుచుకుపడుతూ ఐదో వికెట్‌కు 99 రన్స్ జోడించారు. దాంతో, వందలోపే కుప్పకూలేలా కనిపించిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 143 పరుగులు స్కోర్ చేయగలిగింది.

## ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఢిల్లీ



ఈ సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తుగా ఓడించి మరో ఘన విజయాన్ని ఢిల్లీ ఖాతాలో వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో నిలిచింది.అంచనాలకు మించి రాణిస్తూ అత్యంత విజయవంతమైన జట్టుగా ఈ సీజన్‌లో గుర్తింపు పొందుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను ఢిల్లీ మట్టికరిపించింది. అతి తక్కువ స్కోర్ నమోదైన మ్యాచ్‌ను సునాయాసంగా ఢిల్లీ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో ఢిల్లీకి కీలక విజయం దక్కింది. లక్నోను 13 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో ఢిల్లీ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా 159 పరుగులు చేసింది. అది కూడా ఆరు వికెట్ల నష్టానికి కావడం గమనార్హం. ఐడెన్ మర్క్రమ్, మిచెల్ మార్ష్ మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ చేయలేకపోయారు. 33 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో మర్క్రమ్ 52 పరుగులు చేయగా.. 36 బంతుల్లో 45 పరుగులు మార్ష్ చేశాడు. ఆఖరులో ఆయూశ్ బదౌనీ 36 పరుగులతో రాణించడం కారణంగా జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. పూరన్ (9), అబ్దుల్ సమద్ (2), డేవిడ్ మిల్లర్ (14) తక్కువ పరుగులకే ఔటవగా.. కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ కావడం గమనార్హం. ఢిల్లీ బౌలర్లు లక్నో బ్యాటర్లను చెడుగుడు ఆడేసుకున్నారు. ఎవరూ కూడా భారీ ఇన్నింగ్స్ చేయడానికి బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ పరుగులకు పరిమితం చేశారు. ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిపై ప్రకోపం చూపాడు. చమీరా, మిచెల్ స్టార్క్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు.అతి తక్కువ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు ఉఫ్ అని ఊదేశారు. 17.5 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 161 పరుగులు సాధించింది. కరుణ్ నాయర్ 15 పరుగులకే పరిమితమవగా.. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో జట్టుకు విజయాన్ని అందించారు. అభిషేక్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి సత్తా చాటగా.. 42 బంతుల్లో 57 స్కోర్‌ను కేఎల్ రాహుల్ నమోదు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ చక్కటి భాగస్వామ్యాన్ని రాహుల్‌తో నెలకొల్పుతూనే 34 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోర్ చేయలేక బ్యాటర్లు విఫలమవగా.. వికెట్లు తీయలేక లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు తుస్సుమనిపించారు. ఐడెన్ మర్క్రమ్ 2 వికెట్లు మాత్రమే తీసి సత్తా చాటాడు.ప్లేఆఫ్స్ దశకు సమయం ముంచుకొస్తుండడంతో జట్లు తమ ప్రదర్శనపై భారీ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొడుతూ తాజా మ్యాచ్ విజయంతో ఆరు గెలుపులను ఖాతాలో వేసుకుంది. ఆడిన 8 మ్యాచుల్లో రెండు పరాజయం పొందింది. లక్నో సూపర్‌జియాంట్స్ మ్యాచ్‌లు తగ్గిపోతుండగా జట్టు మాత్రం ముందుకుపోనంటోంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 ఓటములు పొందగా.. ఐదు విజయాలను అందుకుంది. తాజా మ్యాచ్‌లో ఓడిపోయినా కూడా తర్వాతి మ్యాచ్‌ల్లో అదరగొడతామని లక్నో ఆటగాళ్లు చెబుతుండగా.. మరికొన్ని విజయాలు తోడయితే లక్నోను ఎవరూ ఆపేతరం కాదు.

## ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుంది

**రాజస్థాన్ క్రికెట్ పై ఆరోపణలలో ఎలాంటి నిజం లేదు**

**ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ స్పష్టత**

ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌కి చెందిన ఓ వ్యాపార వేత్త.. మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడని బీసీసీఐ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే, సొంత జట్టుపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ జయదీప్ బిహానీ ఫిక్సింగ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై తాజాగా బీసీసీఐ స్పందించింది.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడగా.. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. పైగా చేతివరకు వచ్చిన విజయాలను కూడా చేజార్చుకుంటోంది. రీసెంట్ గా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లపై తక్కువ పరుగుల తేడాతో ఓడింది ఆర్‌ఆర్. ఆఖరి ఓవర్లో కనీస పరుగులు చేయలేక పరాజయం పొందింది. దీంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనియర్ జయదీప్ బిహానీ షాకింగ్ కామెంట్స్ చేశారు.రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. చిన్నపిల్లలు కూడా దీన్ని ఫిక్సింగ్ మ్యాచ్ అంటారని వ్యాఖ్యానించాడు. దీనిపై ఉన్నత స్థాయి విచరణ జరపాలంటూ డిమాండ్ చేశాడు. అయితే ఈ ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ తాజాగా స్పందించింది. ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని, రాజస్థాన్ క్రికెట్ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదంటూ బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇచ్చాయి.”రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ లో త్వరలోనే ఎన్నికల జరగబోతున్నాయి. దీని చుట్టూ ఎంతో డ్రామా జరుగుతోంది. ప్రతిఒక్కరికీ అటెన్షన్ కావాలి. ఇప్పటికే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం 24 గంటల పాటూ ఐపీఎల్‌పై కన్నేసి ఉంచింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు.” అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే మెరుగైన ప్రదర్శన చేయలేకపోతుంది. దీంతో రాజస్థాన్ మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకులు తగ్గిపోయారు. సాధారణంగా రాజస్థాన్ మ్యాచ్‌లకు 1800 టికెట్ల కన్నా ఎక్కువగా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు వెయ్యి నుంచి 1200 వరకే టికెట్లు అమ్ముడుపోతున్నాయని తెలిసింది.


# హిట్-3 ప్రమోషన్‌లో నాని బిజీ



టాలీవుడ్ హీరో నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం ఒక వైపు నిర్మాతగా సినిమాలు తెరకెక్కిస్తూనే మరొకవైపు హీరోగా వం-సగా సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం 'హిట్ 3'. గతంలో విడుదల అయిన రెండు సినిమాలకు కొనసాగింపుగా దీనిని తెరకెక్కించారు. హిట్ ఫ్రాంచైజీలో తొలి రెండు చిత్రాలు ఇన్వెస్టిగేషన్ తరహాలో తీస్తే, ఇప్పుడు రాబోతున్న 'హిట్ 3' మాత్రం యాక్షన్, రక్తపాతం అనేలా తీశారు. ఇప్పటికే పిల్లలు సినిమా చూసేందుకు రావొద్దని నాని క్లారిటీ కూడా ఇచ్చేశారు. అయితే మే 1న పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా, గత కొద్ది రోజులుగా సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బిజీ బిజీగా ఉన్నారు నాని. వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటు మూవీకి సంబంధించిన విషయాలు పంచుకుంటున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాతో ముచ్చటించిన నాని దర్శకుడు శైలేష్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'శైలేష్ ఫస్ట్ షెడ్యూల్‌లో చాలా మొహమాట పడేవాడు. అన్నింటికీ నన్ను మెంటార్‌లా చూసి అన్నీ నన్ను అడిగేవాడు. నన్నేం అడగకు అని ఒక్కసారి గట్టిగా క్లాస్ పీకాను. నీకు మంచి సినిమా సెన్స్ ఉందని చెప్పాను. అప్పటి నుంచి రెచ్చిపోయాడు' అని నాని చెప్పుకొచ్చాడు. ఇకపోతే హిట్ 3 లో నాని హీరోగా నటించడంతో పాటు- నిర్మాతగా కూడా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇక ఈ మూవీతో కూడా నాని సక్సెస్ సాధిస్తాననే నమ్మకంగా ఉన్నారు. ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే నాని నమ్మకం నిజమయ్యేలా కనిపిస్తుంది.

# హరిహరవీరమల్లు కోసం పవన్ డేట్స్

## త్వరగా పూర్తి చేసే పనిలో యూనిట్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రజంట్ ఇటు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే.. ఒప్పుకున్న సినిమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఇందులో భాగంగా అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా అంటే 'హరిహర వీరమల్లు'. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. కానీ రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడుతూనే.. మధ్యలో దర్శకుడు కూడా మారారు. దీంతో ఇప్పుడంతలో ఈ సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ మొదలైంది. కానీ తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతుంది.. సమాచారం ప్రకారం 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. మాట అయితే ఇచ్చాడు కానీ పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ- లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. ఇక ఈ సినిమాలో అందాల భామ నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోండగా బాబీ డియోల్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రపోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఏఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



## 796లో కీర్తి సురేష్‌కి చోటు..!

'మహానటి' ఫేం కీర్తి సురేష్ బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన హిందీలో ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ప్రస్తుతం ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటిస్తున్న కీర్తి సురేష్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మరోవైపు తమిళంలోనూ కీర్తి సురేష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేస్తుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ తెలుగు సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోవడంతో ఆమె అభిమానులు అసంతృప్తితో ఉన్నారు. ఎట్టకేలకు కీర్తి సురేష్ తెలుగు సినిమాలో కనిపించబోతుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందబోతున్న తెలుగు - తమిళ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. వెంకీ అట్లూరి దర్శకత్వంలో గత ఏడాది వచ్చిన లక్కీ భాస్కర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కథతో ఆ సినిమాను రూపొందించిన వెంకీ అట్లూరి కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. దుల్కర్ సల్మాన్ నటించిన ఆ సినిమా తెలుగు, తమిళ్, మలయాళంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీ వర్షన్‌కి ఓటీటీలో మంచి స్పందన దక్కింది. అందుకే వెంకీ అట్లూరి తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కాస్త గ్యాప్ తీసుకున్న వెంకీ అట్లూరి తదుపరి సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం తమిళ్ స్టార్ హీరో సూర్యతో వెంకీ సినిమా ఉండబోతుంది.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ద్వి భాష చిత్రంగా రూపొందబోతున్న ఈ సినిమాకు '796 సీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మారుతి కార్ల కంపెనీ భారతదేశంకు రావడం వెనుక జరిగిన ఒక ఆసక్తికర కథాంశంను ఈ సినిమాతో దర్శకుడు చూపించబోతున్నాడు. 796 సీసీ అనేది మారుతి కారు ఇంజన్ కెపాసిటీని చూపిస్తుందని సమాచారం అందుతోంది. సూర్య గతంలో ఆకాశమే నీ హద్దురా అనే బయోపిక్‌ను చేశాడు. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది. ఈ సినిమా మాత్రం పూర్తి స్థాయి బయోపిక్ కాకుండా వాస్తవ ఘటనలను తీసుకుని కల్పిత పాత్రలతో, కల్పిత సన్నివేశాలతో రూపొందించబోతున్నారట



## మృణాల్ అనుకోని అతిథికి హాయ్..!

'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం అడవి శేష్‌తో కలిసి 'డెకాయిట్' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అయితే హిందీలో మాత్రం ఈమె దాదాపు అర డజను సినిమాలు చేస్తుంది. అందులో కొన్ని షూటింగ్ దశలో ఉంటే కొన్ని చర్చల దశలో ఉన్నాయి. రాబోయే ఏడాది కాలంలో నాలుగు అయిదు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చేంత బిజీగా ఉంది. వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మరోసారి తన ఫోటోను షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు వార్తల్లో నిలిచింది.ఈసారి తన క్లోజప్ ఫోటోను షేర్ చేసి ఫేస్ పై ఉన్న మొటిమను చూపించింది. సాధారణంగా హీరోయిన్స్, సెలబ్రిటీలు మొటిమలను దాచేందుకు శథవిధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటిది మృణాల్ ఠాకూర్ తన మొటిమను చూపించడంతో పాటు, ఆ మొటిమకు హాయ్ అంటూ ఫన్నీ పోస్ట్‌ను షేర్ చేసింది. హాయ్ పింపుల్, నువ్వు వెళ్లేది ఎప్పుడు..? నాకు త్వరలోనే షూట్ ఉంది అంటూ స్మైల్ ఈమోజీలను షేర్ చేసింది. కనిపించి కనిపించకుండా ఉన్న ఆ మొటిమను గురించి ఆందోళన చెందకుండా చాలా సింపుల్‌గా ఆ మొటిమకు సంబంధించిన విషయాన్ని తీసుకున్న మృణాల్ ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.

## బర్నింగ్ స్టార్ బ్యూటీ అలియాభట్ లా ఫేమస్!

ఇండస్ట్రీకి ఎన్నెన్నో కలలు..ఆశయాలతో వస్తారు. కానీ వాళ్లలో సక్సెస్ అయ్యేది అతి కొద్ది మందే. ప్రతిభతో పాటు ఆవగింజంత అదృష్టం కూడా కలిసొస్తేనే ఇక్కడ సక్సెస్ అయ్యేది. అందులో హీరోయిన్ల విష యంలో కాంపిటీషన్ పీక్స్ లో ఉంటుందని చెప్పాల్సిన పనిలేదు. కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోతుంది . సక్సెస్ అయిన కొత్త వాళ్లంతా సీనియర్ భామలతో మమేకమై కలిసి పనిచేస్తూ ముందుకెళ్తుంటారు. టైర్ 3 భామల విషయానికి వస్తే వీళ్లలో సక్సెస్ రేట్ చాలా తక్కువగా ఉంటుంది. నాలుగైదు సినిమాలు చేసి వెళ్లిపోవడం తప్ప స్థిరంగా పనిచేయడం అన్నది అందరికీ సాధ్యం కాదు. తాజాగా ఆర్తీ గుప్తా అనే మరో కొత్త భామ ఎంట్రీ ఇచ్చింది. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు హీరోగా నటించిన %-%సోదరా%-% సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాలపై ఆర్తి గుప్తా చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. హిట్ అందుకుని బిజీ నాయికగా మారుతాననే ధీమా వ్యక్తం చేసింది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463